Regd No. H 45 1925 Estd
GOLKONDA PATRIKA: HYDERABAD

సంపుటి: 8 సంచిక: 194
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: శనివారం
20—8—1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఎల్.ఎ;

అన్ని నొప్పులకు
అమృతాంజనము
60 సంవత్సరముల సేవచే పేరొందినది!
అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

గోవాలోని భారత దౌత్యప్రతినిధి ఉపసంహరణ-ఢిల్లీ మరో చర్య

రాష్ట్రప్రణాళికవ్యయంలో 60 శాతం తగ్గింపు

డబ్బులేకుండా స్కీముల వేస్తూపోవడంవల్ల ప్రయోజనం శూన్యమని ముఖ్యమంత్రి

హైదరాబాద్, ఆగస్టు 19

రాష్ట్ర ద్వితీయప్రణాళిక వ్యయాన్ని అరువది శాతము తగ్గింపవలసినదిగా ప్లానింగ్ కమిషన్ సలహా ఇచ్చినటుల నేడు ముఖ్య మంత్రి రామకృష్ణారావు గారు వెల్లడి చేశారు

తగు ఆర్థిక వనరులు చూచుకొనక స్కీములు చెక్కు సిద్ధం చేయడంవల్ల ప్రయోజనం లేదని అందువల్లనే రెండవ పంచవర్ష ప్రణాళికను కుదించవలసిన అవసరం కలదన్నారు వీరు.

ముఖ్యమంత్రి డా॥రామకృష్ణారావు గారు నగరములోని పట్టణ మునిసిపాలిటీల అధ్యక్షుల రెండవనాటి సమావేశంలో నేడు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో మాట్లాడుతూ స్థానిక సంస్థలు ప్రాథమిక విద్యాబాధ్యతను తీసుకోవాలని అన్నారు ఇతర రాష్ట్రాలలో ఇవి ప్రాథమిక పాఠశాలల నడుపుతుండటం తెలిపారు

ముఖ్యమంత్రి కొద్ది ఆదాయపు పుట్టుంబాల గృహనిర్మాణానికై జరిగిన సమావేశాల పోటీలో జయప్రదులు పంచిపెట్టినారు. కొద్ది ఖర్చుతో వివిధ సమావేశాలలో ఇండ్లు ఎలా నిర్మించవచ్చో ప్రదర్శించబడినది రాష్ట్ర ఆదాయం మొత్తం రు 28 కోట్లని, ఇందు అరు కోట్ల తొమ్మిది లక్షల ప్రభుత్వం విద్యపై వ్యయ పరుస్తున్నదని తమ విభాగపు పరిధి పూర్తి చేయుటకై మునిసిపాలిటీలు స్థానిక సెస్సుల అధికరించేసుకోవాలని సూచించారు ముఖ్యమంత్రి

"రాష్ట్రంలో ఇండ్లకొరత ఉన్నది తక్కువ ఆదాయం గలవారికై గృహనిర్మాణ నమూనాలు తయారు చేయాలి ఈ వర్గంవారికి లాభకరంగా ఉండే స్కీముల అమలు పరచాలి

ప్లానింగ్ కమిషన్ రాష్ట్ర రెండవ ప్రణాళికా వ్యయపు అంచనాలకొంత కోరకు తగ్గించవలసి ఉన్నదనిఅన్నారు ఈతగ్గింపు 60 శాతమువరకు అవసరం కాగలదని ముఖ్యమంత్రి వెల్లడిచేశారు

రాష్ట్రం రెండవ పంచవర్ష ప్రణాళికా కాలానికై రు 880 కోట్ల స్కీముల సిద్ధం చేసినది ఈ స్కీముల ప్లానింగ్ కమిషన్ సలహా మేర తగ్గించవలసి ఉన్నది. ఆర్థిక నడుపాయాలు దూరదృష్టితో అప్పటికప్పుడుగా స్కీములు సిద్ధంచేయడంవల్లలాభం లేదు

అరు నుండి 14 సంవత్సరాల వయస్సులో గల బాలబాలురలకు నిర్బంధ విద్యాబోధనను నడుపూర్చవలసిన అవసరభారం చదలని జిల్లాబోర్డులు మునిసిపాలిటీలు పాలు పంచుకోనవలెనని అన్నారు ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి ప్రసంగానికి ముందు స్థానిక స్వపరిపాలనామంత్రి గోపాల్ రావు ఎక్బోటే మాట్లాడారు

(యు పి ఐ, ఎ- ఎస్ - ఎస్)

ఈగెలుకాదు, కందిటీగెలు కావాలి

ఒక గుంటనక్క పొదలో చిక్కుకొంది. తేనె టీగెలు మూగి దాని నెత్తురును పీల్చివేస్తున్నాయి. ఆ పైన గల ఒక జాలిగాని ఈగెల పాలరాదా? అని ప్రశ్నింపగా వద్దు, ఇప్పుడు రక్తాన్ని పీలుస్తూ ఈగెలున్నప్పిని అనుభవిస్తున్నాయి. వీటిని వెళ్ళగొడితే క్రొత్తవి రాగలవు అని అనిందట.

నేడు గోవాలో పోర్చుగీస్ గుంటనక్క చుట్టూ కాటు వేయలేని సత్యాగ్రహుల ఈగెలు మూసుకుతున్నాయి. వీటికి మారుగా భారత సైనికులనే కందిటీగెల జట్లు పైబడితేగాని అది తృప్తితో చావబోదు

మేకపిల్లను చూచి తోడేలు బెదరు!

నిరాయుధులు శాంతిమూర్తులగు సత్యాగ్రహులపండి స్వయం రక్షణకై పోర్చుగీస్ పోలీసులు కాల్పుల జరుపవలసి వచ్చినదనుట ప్రపంచం కట్టి ప్రకటనలవల్ల మోసపోదు పోర్చుగీస్ అనా రక్షకర్యలు వారికేమిస్తు దేటు సత్యయుద్ధం జయించడం తథ్యం

పరమాణుశక్తి సాయంతో హృద్రోగ నిదానం

న్యూయార్క్, ఆగస్టు 19

హృదయ స్పందనాన్ని త్వరగా తక్కగా లెక్కించడానికి అమెరికన్ సెంటర్స్ ఆసుపత్రిలోని వైద్యులు రేడియో ఐసోటోపుల సాయంతో ఒక క్రొత్త పద్ధతిని కనుగొన్నారు హృద్రోగాల నిదానానికి, చికిత్సకు ఈ పద్ధతి ఉత్కృష్టమైనదిగా భావించబడుతుంది. ఇంతకుముందు వ్రాయబడిన హృదయస్పందనాన్ని మెల్లగా లెక్కపెట్టవచ్చు అని సరైన లెక్కచెప్పుకూడా

ఈ క్రొత్త పద్ధతి ఇది: అతి స్వల్పంగా ఒక రేడియో ధార్మికశక్తి గల పదార్థం బ్యాధిగ్రస్తుని రక్తనాళములోనికి ఇంజెక్షన్ చెయ్యబడుతుంది ప్రత్యేకంగా తయారు చెయ్యబడిన గీకైగర్ కౌంటర్, ఇతర యంత్రాలు వెంటనే హృదయకోశం ఏ విధముగా పనిచేస్తున్నదో తెలుపుతాయి వైద్యుడు వాటి ద్వారా వ్యాధిలక్షణాలను పరిశీలిస్తాడు ఈ సూక్ష్మపద్ధతి ద్వారా విచిత్రకలేకుండా గంటకు పదిమంది వ్యాధిగ్రస్తుల హృదయకోశాల స్థితిని తెలుసుకోవచ్చునని వైద్యులు చెబుతున్నారు-

బొంబాయి, మద్రాస్-కలకత్తాలలోని పోర్చుగీస్ కార్యాలయాల మూసివేతకు శ్రీముఖం

గోవా ఉద్యమానికై నిరాళాల సేకరణ

చార్‌మినార్‌నుండి ఫతేమైదాన్‌కు బ్రహ్మాండమైన ఊరేగింపు

హైదరాబాద్, ఆగస్టు 19

గోవా సహాయకానిధి అధ్యక్షులు పూర్ణచంద్ పాకీర్ నాయకత్వంలో చార్‌మినార్‌నుండి ఫతేమైదాన్‌వరకు మధ్యాహ్నం 3 గంటల సమయాన ఒక ఊరేగింపు తీయబడినది. ఇందు ఆర్టిస్టులు సాధారణప్రజ పాల్గొన్నారు గోవా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటున్న సత్యాగ్రహుల సహాయార్థమై నిరాళాలు సేకరింపబడినవి

హైదరాబాదు బార్ ఆర్ట్స్ అకాడమీ సభ్యులు విచారసూచకమైన నల్లదుస్తులధరించి పోర్చుగీస్ పాలనకుండి గోవావిముక్తికై రచించిన గీతాలు పాడారు గోవా విద్యార్థులు బలవరస్తూ రచించబడిన ఈ పాటలు ఉత్తేజకరంగా, ప్రజల ఆకర్షించినవి చార్‌మినార్‌నుండి ఫతేమైదాన్‌వరకు ప్రతిదుకాణం మరియు క్రోవనపోయే వారినుండి నిరాళాలు స్వీకరింపబడినవి సహాయకానిధికై.

చార్‌మినార్ వద్ద ఒక రక్షావాలా కాను ఆరోజు అర్పించినడబ్బుగలబంగీకి బంగీఇచ్చి సహాయకానిధికై ఇచ్చాడు. పండిత్ నరేంద్రజీ, యుద్ధ వీర్, వి. వెంకటస్వామి, పూర్ణచంద్ పాకీర్ ఫతేమైదాన్ వద్ద సభగా ఎర్పడిన తోడేగింపు వారులఉద్దేశిస్తూ ప్రసంగించారు నిరాయుధులయిన సత్యాగ్రహులపై కాల్పులకు అమానుష చర్యలకు జరుపుతున్న పోర్చుగీస్‌ల విమర్శిస్తూ వేదికకున్నా శేషైనా గోవా విముక్తం కాగలదని సత్యాగ్రహ సమరానికి విజయంచేహూరగలదని ఆశించారు ఈ సభ ప్రత్యేక ఉద్యమానికి నిరాళాలఇచ్చిన వారు ప్రకటింపబడినారు.

కర్నూలులో సాలార్‌కు అంత్యక్రియలు

పోర్చుగల్ ప్రధానమంత్రి శ్రీ సాలాజార్ ప్రతిమకు అంత్యక్రియలు నిన్న, నరంగల్‌లో జరిగినవి. వేలాదిమంది పౌరులు పోర్చుగీసు కిరాతక చర్యల్ని నిరసిస్తూ ఊరేగింపు తీశారు. సాలాజార్ ప్రతిమను తోడేగింపు తరువాత దానిని బహిరంగసభలో దహనం చేశారు ఈ సభలో అన్ని రాజకీయ పార్టీలు, స్టేడియానియన్ నాయకులు ప్రసంగించారు

కర్నూలులోప్రజల జోహార్లు

కరరోజు సాయంత్రం పట్టణ కాంగ్రెస్ కమిటీ యాజమాన్యంలో జరిగిన బహిరంగసభలో కర్నూలు ప్రజలు మృతవీరులకు జోహార్లు అర్పించారు. గోవా విమోచనంకొరకు ప్రాణాలర్పించినవారి గౌరవార్థం కర్నూలులో హర్తాల్ జరిగింది.

నిరాయుధులూ, శాంతియుతులయిన సత్యాగ్రహులపై పోర్చుగీస్‌లు జరుపుతున్న రాక్షసచర్యలకు ఆక్షేపణగా ఈ చర్యలు తీసుకొనబడుతున్నాయి. ప్రభుత్వం గోవాకు మనియార్డర్ల ఈవరకే ఆపివేసినవిషయం పాఠకులకు విదితమే

గోవాలోనిఇండియన్ కాన్సులేట్ జనరల్ భారతప్రభుత్వం తన నిర్ణయాలతెలుపుతూ పంపి నోటీసు నేడు ఉదయం ఎనమిదిగంటలకు అక్కడి పోర్చుగీస్‌గవర్నర్‌జనరల్‌కు అందచేశారు.

భారతప్రభుత్వం సత్యాగ్రహులపై కాల్పు జరుపడాన్ని హింసించడాన్ని ఖండించినది. నాగరక ప్రభుత్వాలని చెప్పుకొనే ఏవీ ఇట్టి దర్యలకు దిగవని ఇది పాశవిక చర్యలని నిరాయుధులపట్ల రాక్షసంగా ప్రవర్తించడం ఘోరమూ అసహ్యించుకొనదగిన విషయమని తన నోటీలో తెలిపినది

పోర్చుగీస్ స్థావరాల నరికి ద్దుల వెంట భారతసైన్యాలు ఉన్నాయని పోర్చుగీసు ప్రభుత్వంచేస్తున్న ప్రచారాన్ని కల్లఅని తెల్పిచేస్తూ నిరాయుధులూ శాంతిప్రియులైన సత్యాగ్రహులపై ఇండియా సైన్యాలు దాడి చేయడం అసత్యమని పోర్చుగీస్ ప్రభుత్వం తన నోటీలో తెలిపినది

పోర్చుగీస్ స్థావరాల నరికి ద్దుల వెంట భారతసైన్యాలు ఉన్నాయని పోర్చుగీసు ప్రభుత్వంచేస్తున్న ప్రచారాన్ని కల్లఅని తెల్పిచేస్తూ నిరాయుధులూ శాంతిప్రియులైన సత్యాగ్రహులపై పోర్చుగీస్‌లు జరుపుతున్న రాక్షసచర్యలకు ఆక్షేపణగా ఈ చర్యలు తీసుకొనబడుతున్నాయి. ప్రభుత్వం గోవాకు మనియార్డర్ల ఈవరకే ఆపివేసినవిషయం పాఠకులకు విదితమే

గోవాలోనిఇండియన్ కాన్సులేట్ జనరల్ భారతప్రభుత్వం తన నిర్ణయాలతెలుపుతూ పంపి నోటీసు నేడు ఉదయం ఎనమిదిగంటలకు అక్కడి పోర్చుగీస్‌గవర్నర్‌జనరల్‌కు అందచేశారు.

భారతప్రభుత్వం సత్యాగ్రహులపై కాల్పు జరుపడాన్ని హింసించడాన్ని ఖండించినది. నాగరక ప్రభుత్వాలని చెప్పుకొనే ఏవీ ఇట్టి దర్యలకు దిగవని ఇది పాశవిక చర్యలని నిరాయుధులపట్ల రాక్షసంగా ప్రవర్తించడం ఘోరమూ అసహ్యించుకొనదగిన విషయమని

దోపిడి దొంగలపై గ్రామస్థుని కాల్పులు

ఒకని హత్య, యిరువురికి గాయాలు

షోలాపూర్, ఆగస్టు 18

ఒక గ్రామస్థుడు దోపిడి దొంగల ముఠాపై కాల్పులు సాగించగా ఒక దొంగ చనిపోవడం మరిద్దరు తీవ్రంగా గాయపడటం జరిగింది. హోట్లిలోని ఒక ఇంటిపై దోపిడి దొంగలు దాడి చేయగా ఈ కాల్పులు జరిగినవి.

25 గురు సాయుధులైన దోపిడి దొంగలు ఆ ఇంటి పైదాడిచేసి ఇంటి లోని వారిని ఎదుర్కొన్నారు ఇంటి లోపల కొందరిని బంధించిన తరువాత వారు దొంగిలించిన ఆస్తితో పారిపో తుండగా ఒక గ్రామస్థుడు ఆర్తనాదం విని యిక్కడకువచ్చి కాల్పులు సాగిం చాడు అతనికి లైసెన్సుగల తుపాకి వుంది కాల్చడంలో నిపుణుడైనవాడు తుపాకి చేపట్టడం, మానిన దోపిడి దొంగలు చనిపోయిన వారిని గాయ పడినవారిని మోసుకొని పారిపోయారు కాని కొంతదూరం నడచిన తరువాత వారు వారిని విడిచి గ్రామస్థుల నుండి తప్పించుకొని పోయారు. తరువాత పోలీసులువచ్చి మృతదేహాన్ని, గాయ పడినవారిని స్వాధీనంచేసుకొనవలసి వచ్చు ప్రారంభించారు.

ఇండోనేషియా జాతీయ దినోత్సవం

భారత దేశం శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, ఇండోనేషియా జాతీయదినోత్సవ సందర్భంలో ఈక్రింది సందేశాలను పంపారు

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఇండోనేషియా అధ్యక్షునికి పంపిన సందేశం:- "మీ జాతీయ దినోత్సవ సందర్భంలో భారత ప్రజల తరపున, నాతరపున హృదయపూర్వకమైనశుభా కాంక్షలు పంపుతున్నాను. మాతృ దేశ స్వాతంత్ర్య సిద్ధికి మీరు సలిపిన ప్రశంసనీయమైన కృషిని మేము గమ నించాము మన ఉభయ దేశాలమధ్య వున్న స్నేహ సంబంధాలు రాబోవు సంవత్సరాలలో మరింత పెంపొంది, ప్రపంచ శాంతి సాధనకై తోడ్పడగల వని విశ్వసిస్తున్నాను"

ప్రధాని శ్రీ నెహ్రూ ఇండోనేషియా విదేశాంగ మంత్రికి పంపిన సందేశం:

భారత ప్రభుత్వంలోని నా సహచరుల తరపున, నాతరపున, మీకుమీప్రభుత్వానికి హృదయపూర్వకమైన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇండియా ఇండోనేషియాల స్నేహసంబంధాలు మరింత దృఢతరమై ఉభయ దేశాల పురోభివృద్ధికి ప్రపంచ శాంతి సాధనకు తోడ్పడగలవని ఆశిస్తున్నాను"

విద్య పూర్తిగా ఉచితంగా వుండాలి

మద్రాసు విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో అయ్యర్ విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 19

మద్రాసు శాసనసభ మాజీకార్యదర్శి శ్రీ ఆర్.వి. కృష్ణఅయ్యర్ నిన్న మద్రాసు విశ్వవిద్యాలయానికి స్నాతకోపన్యాసమిస్తూ విద్య అన్ని తరగతులలోనూ ముఖ్యంగా - విశ్వవిద్యాలయ దశలో ఉచితం చేయాలని అన్నారు. తెలివైన విద్యార్థులు దారిద్ర్యం వలన ఉన్నత విద్యను పొందకుండా నిరోధించబడకుండా ఉండేటానికై అనేకం వందలాది స్కాలర్‌షిప్పులైనా యివ్వవలసిన అవసరాన్నున్నదని అయనన్నారు

విజ్ఞాన సముద్రంలోకి దిగి పట్టభద్రులు గుర్తుంచుకోవాలని అయన న్నారు

భారత సమాజాన్ని సోషలిస్టువ్యవస్థలో మార్చడానికై ప్రతి దశలోనూ శ్రద్ధ అవసరమని అయనన్నారు.

రాజారావులో లారీలపై బార్బర్డారీ పన్ను

హైదరాబాద్, ఆగస్టు 18

ఈ ప్రకటన అధికార జరీదాలో ప్రచురించబడిన నెలరోజుల తరువాత మంత్రి, రాజారావు మునిసిపాలిటీ అధికారావరణలోని మోటారు లారీలపై రోజు 18 కర్జారు రూ. 2 ల రేటు చొప్పున బార్బర్డారీ పన్ను వసూలు చేయబడుతుంది.

సుస్నాత వరి అధిక భాద్రపద శు॥ 5 రా. 10 32 ఉత్తరరా 11-56 ఉ వ. 6 59 మొ; 8 33 వరకు

విజ్ఞానం: అహింస

విజ్ఞానము పెంచ అహింసాభావము వుండవలెనని నా దృఢమైన అభిప్రాయం. అశోక పర్యాయములు నేనీ మాటను చెబుతూవున్నాను. అహింస ఆత్మ యొక్క గుణం. గీతా వాక్యం వింటిరా? 'ఆత్మ ఒకరిని నాశనంచేయదు, తాను నాశనం కాదు.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 ఆగస్టు 20 శనివారము

గోవా పోరాటపు అమర వీరులకు మా జోహార్లు

ఆంధ్ర సారస్వత పరిషత్తు

ప్రాథమిక, మాధ్యమిక పరీక్షా ఫలితాలు

హయిద్రాబాద్, ఆగస్టు 19

ఈ సంవత్సరం జూలై 2, 3 తేదీల్లో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్తు ప్రాథమిక, మాధ్యమిక పరీక్షల ఫలితాలు యీదినవన యివ్వబడుతున్నవి:

ప్రాథమిక

ప్రథమ సుబ్బాడీ వేగం (85) హయిద్రాబాద్, ద్వితీయ జె నారాయణ (196) సికింద్రాబాద్, తృతీయ అఫ్సర్‌జహాన్ (264) మెదక్

ప్రథమ తరగతి: 2 31 32 53 74 80 81 82 83 84 85 99 103 4 6 19 20 23 25 23 32 33 34 36 37 38 43 47 48 50 54 57 79 88 90 91 95 96 205 54 55 57 62 64 406 16 40 50 56

ద్వితీయ తరగతి 8 17 18 20 22 30 45 47 50 51 57 59 67 71 75 89 98 105 9 14 16 39 31 35 39 40 44 51 52 53 84 87 89 208 9 25 27 28 52 56 63 65 69 74 77 87 98 312 76 404 5 7 19 38.

తృతీయ తరగతి 7 9 33 36 39 48 55 53 58 79 101 1 2 7 8 18 30 42 45 46 59 60 63 69 71 78 81 93 204 13 14 20 21 29 30 41 45 46 53 68 70 72 73 75 76 81 97 99 305 7 8 14 20 21 22 24 25 27 30 32 37 46 54 55 56 57 66 67 69 78 89 401 17 21 26 27 30 33 36 41 46 48

మాధ్యమిక

ప్రథమ: వి సత్యనారాయణరెడ్డి (50) హైదరాబాద్ సెంట్రల్ జైల్ ద్వితీయ పాలకుర్తి శ్రీరాములు (11) హైదరాబాద్ తృతీయ ఎం. ఈశ్వరమ్మ (60) విదులాబాద

ప్రథమ తరగతి: 11 50 60 61 79 198

ద్వితీయ తరగతి: 30 51 53 54 57 75 76 77 82 109 17 31 33 36 50 57 66 99 215 24 28 48 51 52 55 63 73 78

మూడవతరగతి 6 13 15 19 29 32 34 35 40 41 42 43 44 49 52 55 56 53 62 68 69 71 72 73 78 80 81 83 89 92 95 103 7 10 13 15 18 20 23 26 27 35 37 38 49 51 56 59 60 67 80 82 83 84 93 94 97 200 1 19 23 25 33 34 35 36 44 45 49 50 53 57 58 63 64 65 70 75 76 77 80 81 82 83

త్వరలోనే ప్రథమ, విశారద ఫలితాలుకూడా వెల్లడించబడగలవు

పుదుచ్చేరి కౌన్సిల్

పోర్టు ఫోలియోల వివరాలు

పుదుచ్చేరి, ఆగస్టు 19

కాంగ్రెస్ పార్టీనాయకులు చీఫ్ కౌన్సిలర్ అగు శ్రీ వకీరుస్వామి పిళ్ళై తో సంప్రదించిన పిమ్మట పుదుచ్చేరి చీఫ్ కమీషనర్ శ్రీ కేవలసింగ్ కౌన్సిలర్లకు యీ విధముగా పోర్టు ఫోలియోలు ఇచ్చారు.

ఆర్. ఎం ఎ ఎస్. వకీరుస్వామి పిళ్ళై ఆర్థిక, రెవిన్యూ, విద్యాశాఖలు

ఎడ్వర్డు గౌబర్టు: పబ్లిక్ వర్క్స్, పరిశ్రమలు, కార్మికశాఖలు. శ్యామ రావు: స్థానిక స్వపరిపాలన, రవాణా, సమాచారశాఖలు

చంద్రశేఖర చెట్టియార్: సాంఘిక క్షేమం, పశుసంపద, సహకార, విద్యుచ్ఛక్తిశాఖలు

మహమ్మద్ యూసఫ్ వ్యవసాయ, హరిజనోద్ధరణ, గ్రామాభ్యుదయ, వైద్యశాఖలు.

దక్షిణామూర్తి: ప్రజారోగ్యవైద్యశాఖలు.

చీఫ్ కమీషనర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిన్న జరిగింది, జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్ వి సంబల్ తన పదవికితోడు కౌన్సిల్ కార్యదర్శిగాకూడా నియమింపబడ్డారు. (యు పి ఐ)

కవాడిగూడబస్తీ పద్మశాలి

సంఘం ఎన్నికల్లో ఎన్నికైన కార్యకర్తలు

వీరు: అధ్యక్షులు మ్యూనపర్సయ్య, ఉపాధ్యక్షులు గాజాల మల్లయ్య, కార్యదర్శి కొండబత్తిని హన్మంతరావు, సంయుక్త కార్యదర్శి శ్రీపతి సత్తయ్య, కోశాధ్యక్షుడు ధర్మయ్య, కార్యవర్గ సభ్యులు మరి ఇద్దరాంధనురు.

ప్రజల నడుకెత్తిస్తున్న గోవా సమరవారం

పోర్చుగీసు హింసాకాండకు వాడవాడలా నిరసనలు: మృతవీరులకు శ్రద్ధాంజలి

హైదరాబాద్, ఆగస్టు 19

గోవా సమస్య వారందినాలనుండి ప్రజలనడుకెత్తిస్తున్నది. ఒక వంక భారత స్వాతంత్ర్యదినోత్సవపు వేడుకలు, మరో వంక గోవాహోరాటంలో స్వాతంత్ర్యంకోసం బలిదేవతమీదహోమాలర్పించిన వీరుల సంస్మరణ సభలు రాష్ట్రమంతటాకలియగలిశాయి గోవా విముక్తి కానున్నందుకు సంతోషమో, మృతవీరులపట్ల శోకమో, స్వాతంత్ర్య దినోత్సవ సంతోషాలో ఏవీకూడాదిడ దీయరాకుండా ప్రజల కన్నీరు ఆనంద బాష్పాలుగాను, శోక బాష్పాలుగాను వ్యక్తమవుతున్నాయి

'సాయశక్తులా సాయపడండి'

రాష్ట్ర ఐ-ఎన్-టి-యు సి అధ్యక్షుడు శ్రీ జి. అంజయ్య నేడొక ప్రకటన కానిస్తూ గోవా సమస్యపరిష్కారానికి ప్రధాని నెహ్రూ విధానాన్ని సంపూర్ణంగా బలపరచవలసిందనీ విధాన పార్శ్వతశే గోవా సమస్యను పదలడం మంచిదనీ విజ్ఞప్తి చేశారు

గోవా మృతవీరుల కుటుంబాలకు సహాయార్థం ఉదారంగా ధన విరాళాలు ఇవ్వవలసిందనికూడా అయన కోరారు. కొరియా, ఇండో చీనాల్లో విజయవంతమైన భారత విదేశాంగ విధానం గోవాకుకూడా సాధించగలదని అయన విశ్వాసాన్ని వెల్లడించారు గోవా జాతీయసమస్య, ఓక్టు అవసరం పోర్చుగీసు కాల్పులలో మన జాతీయవాదు నాగరక జాతులన్నింటికి శాంతిదూతలు అంటూ శ్రీఅంజయ్య గోవా మృతవీరులకు శ్రద్ధాంజలులర్పించారు.

గోవా వీరులకు బాష్పాంజలులు

హైదరాబాద్ రాష్ట్ర టీచర్ల యూనియన్ నగరశాఖ కార్యవర్గం సమావేశమై గోవా సత్యాగ్రహంలో మరణించిన అఖిలభారత ప్రొఫెసరోపాధ్యాయుల ఫెడరేషన్ కార్యదర్శి హీర్యేసురూజీకి బాష్పాంజలి సమర్పించింది సత్యాగ్రహాన్ని బలపరుస్తూ పోర్చుగీసు కిరాతకుల కాల్పులను యీ కార్యవర్గం నిరసించింది. అఖిలభారత ప్రొఫెసరోపాధ్యాయుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి శేషయ్య కి శే హీర్యేసురూజీ కుటుంబానికి కలుసాను భూతి సందేశాలను తెలిపారు

రాష్ట్ర సినిమా ఎంప్లాయీలయూనియన్ వారుకూడా సమావేశమై గోవా కాల్పుల్లో మరణించిన వారిపట్లగౌరవ సంతాపాలను వెల్లడించారు కేంద్ర ప్రభుత్వం గోవా విషయంలో కఠిన చర్య తీసుకోవాలని కోరబడింది ఒక ఊరేగింపుకూడా తీయబడి ది.

నేషనల్ కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి నర్సింగరావు (ఐ ఎన్-టి-యు-సి కిసాన్ సంఘటనకర్త) గోవాలో పోర్చుగీసు సైనికుల కాల్పులను నిరసిస్తూ గోవా విముక్తికాక తప్పదనీ సత్యాగ్రహోద్యమాన్ని అన్ని విధాలా బలపరచవలసినదనీ ఒకవిజ్ఞప్తి చేశారు

వరంగల్‌లో హర్తాళ్

ఈ నెల 17వ తేదీన వరంగల్‌లో గోవా మృతవీరులకు శ్రద్ధాంజలినిస్తూ వరంగల్ నగరంలో సంపూర్ణంగా హర్తాళ్ జరిగింది దుకాణాలేకాక ఆటోలు టాంగాలు, రిక్షాలు కూడా హర్తాళ్ జరిపారు తర్వాత విద్యార్థులు గోవా విముక్తికంకంఠిం చిన నినాదాలతో ఊరేగింపు తీశారు గోవా కొరకు భారతప్రభుత్వం తీవ్రంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆనాడు జరిగిన బహిరంగసభలో తీర్మానించబడింది

ఔరంగాబాద్‌లో

ఆగస్టు 16వ తేదీన ఔరంగాబాద్‌లో పూర్తిహర్తాళ్ జరిగింది గోవా వీరులకు బాష్పాంజలి సమర్పించబడింది సాయంత్రం మహాగర్జ మైదానంలో సమావేశంజరిగి పోర్చుగీసు హింసాకాండను నిరసిస్తూ తీర్మానించబడింది

మానుకోట

గోవా సత్యాగ్రహంపట్ల సానుభూతి సూచకంగా మానుకోటయందు గత శనివారంనాడు హర్తాళ్ జరిగింది స్థానిక న్యాయవాదులుకూడా కోర్టులో కత్వాత ఊరేగింపుల్లోనుపాల్గొన్నారు సాయంత్రం జరిగినబహిరంగ సభలో పోర్చుగీసువారు గోవా నుండి వెళ్లిపోవాలని తీర్మానించబడింది డా॥ జి జి ఎస్ రావు కన్వీనర్‌గా అఖిలపక్ష గోవావిముక్తి సంఘం స్థానికంగా ఏర్పాటైంది.

కొత్తగూడెం

గోవాలో పోర్చుగీసు ముష్కరుల కాల్పులకు నిరసనగా 17 వ తేదీన కార్మికులు ఇతర ఉద్యోగులు విభ్రాంతుల పాడవున సైకిల్ ఊరేగింపు జరిపి సాలాబార్ ప్రభుత్వం గోవాలో రక్షణకాలాలని కోరుతూ పురవీధుల్లో పరేడ్ చేశారు

గుల్బర్గాలో

గుల్బర్గా నగరంతా 17 వ తేదీన శోకమగ్నమై హర్తాళ్ జరిపింది మార్కెట్లు, మంగలి దుకాణాలు, సినిమాలు, హోటళ్ళు అన్ని మూసి వేయబడ్డాయి విద్యార్థులు ఊరేగింపులు జరిపారు సాయంత్రం జరిగిన బహిరంగసభలో గోవా సాధనకై భారత ప్రభుత్వం తీవ్ర చర్యలు గైకొనాలని కోరుతూ తీర్మానించబడింది ఆర్యసమాజ్, బోధన్, బాన్‌స్వాడాల్లో కూడా గోవా హర్తాళ్ జరిగినట్లు వార్తలు చేరాయి

కర్నూలు, కుదాపు, విజయవాడ, గుంటూరు, బాగల్‌పూర్, బొంబాయి, పూనా మున్నగు అనేక నగరాలకుండి కూడా గోవా మృతవీరులకు శ్రద్ధాంజలు విస్తు ప్రజాభీకం గోవా పోరాటాన్ని బలపరచడానికి జరిపిన సభలు, సమావేశాలు, తీర్మానాల వివరాలు మా కార్యాలయానికి చేరుతున్నాయి. ఎప్పటికప్పుడు ఆ యా వార్తల ముఖ్యాంశాలను మేము పాఠకులకు అందజేస్తూనే ఉండగలము.

భువనగిరిలో

భువనగిరిలో 18 వ తేదీన 2500 మంది విద్యార్థులు బహిష్కరించబడిన ఊరేగింపుతో గోవా విమోచనానికి, శాంతి నమరం కావాలి అనే నినాదాలతో పట్టణమంతా ప్రచారంచేసి స్థానిక గర్ల్స్ మిడిల్ స్కూల్ ఆవరణలో సంతాపసూచకంగా, శ్రీశ్రీ. పురుషోత్తం రెడ్డి (జి సి సి) అధ్యక్షతన సమావేశము జరిపిరి. ఇందు మృతవీరులకు శ్రద్ధాంజలి అర్పించబడింది

భువనగిరిలో 14 వ తేదీన వర్తక సంఘం ఆధ్వర్యాన గోవా హర్తాళ్ జరిగింది గోవా భారతదేశ అంతరంగిక సమస్యయేనని తీర్మానించబడింది. గోవా సత్యాగ్రహులపట్ల సానుభూతి సూచకంగా రహస్యమౌనసంవహించబడింది.

వరంగల్ విద్యార్థుల సానుభూతి

17వ తేదీన కుట్టెవాడ మహబూబియా మాధ్యమికోన్నత పాఠశాలా విద్యార్థులు, ఉపాధ్యాయులు సమావేశమై ఏకగ్రీవముగా తీర్మానము కావించబడినది

"నేటి ప్రపంచ పరిస్థితులు, ప్రభుత్వ మార్గములు మారవలసిన అవసరం చాలా యుండుటం పోర్చుగీసు ప్రభుత్వము నర్తించవలసున్నది గోవా విషయమున కానవలంబించిన దమనకాండ విధానము మిక్కిలి నిందనీయమైనది

ఈ సందర్భమున సత్యాగ్రహమున పాల్గొని వీరస్వర్గము జారలాడిన అమరజీవులపట్ల సానుభూతిని ప్రకటించుచు, క్షమాబూబియా మాధ్యమికోన్నత పాఠశాలా విద్యార్థులు ఉపాధ్యాయులు పోర్చుగీసు ప్రభుత్వము పట్ల తమ తీవ్రనిరసనను వెల్లడించుచున్నారు

కరీంనగరంలో

కరీంనగరం పట్టణంలో 16వ తేదీన గోవా విమోచన సహాయక సమితి రాచ్చినపిలుపునందుకొని ఒక రోజు పూర్తి హర్తాళ్ జరుపబడింది.

ఉదయంనుండి వర్షంకురుస్తున్నప్పటికి ఊరేగింపు సాయంత్రం తీయబడింది అన్నివర్తకులవారు ఇందుపాల్గొన్నారు మొత్తం 1500 మంది పోర్చుగీసు వ్యతిరేకనినాదాలతో పురవీధులు తిరిగారు పాతకరీంనగర్ పట్టణ పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీఖాజీఐషీరొద్దీన్ గారిఅధ్యక్షతన బహిరంగసభ జరిగింది శ్రీ సి. హెచ్ రాజేశ్వర్ రావుగారు [క్రమ్యూనిస్టు], శ్రీ జె కుక్కారావు [పీకేయు], శ్రీ వి నర్సింగరావు [పి ఎస్ పి], శ్రీమతి నాగలక్ష్మమ్మ [కాంగ్రెసు] శ్రీ వి వెంకటరామారావు [పి ఎస్ పి] గార్లు గోవా ఉద్యమాన్ని గూర్చి ఉపన్యసించి మృతవీరులకు జోహార్లర్పించారు

కరీంనగరం పట్టణ విద్యార్థి విద్యార్థినులు 4 వేలమంది 17 వ తేదీ ఉదయం కూడా గోవా స్వాతంత్ర్యోద్యమాన్ని బలపరుస్తూ ఊరేగింపు జరిపారు తరువాత శారదాలావణంలో సమావేశమై గోవా పోరాటాన్ని బలపరుస్తూ తీర్మానించారు విద్యార్థియాన్ యస్ కార్యకర్త శ్రీ మాధవరెడ్డి అధ్యక్షతవహించారు

హర్తాళ్

పాడ్ నగరంలో హర్తాళ్

పాడ్ నగరంలో ఆగస్టు 14 నాడు యువజన కాంగ్రెసు అధ్వర్యంలో వర్తకసంఘం ఆమోదంతోసర్వజనసమ్మతముగా గోవా ప్రజల సమస్యపైసానుభూతి జూపుటకై మిల్లులకు హత్తిడుకాణములను, హోటళ్ళను, పెట్రోలు బంకులను, బట్టల, కిరాణపుదుకాణములను కడకు పాన్‌డుకాణములతో సహా ఉదయం 6 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటలవరకు మూసివేశారు- శ్రీ అనంతరెడ్డిగారి నాయకత్వములో 36 సైకిళ్ళపై ఒక ప్రదక్షిణము లేవదీసి పోర్చుగీసు ప్రభుత్వవ్యతిరేక నినాదాలు చేసిరి

నిజామాబాద్‌లో

గోవా సత్యాగ్రహులపై పోర్చుగీసు కాల్పులవల్ల 30 మంది మరణించినందుకు సంతాపసూచకంగా నిజామాబాదులో ఆగస్టు 16 న హర్తాళ్ జరిగింది కాంగ్రెసువాదులు, ఆర్యసమాజీయులు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపి అనంతరం జరిగిన బహిరంగ సభలో పోర్చుగీసు కాల్పులను నిరసిస్తూ తీర్మానించారు-

కోస్గిలో

కోస్గిలో కూడా గోవా ఉద్యమములో ప్రాణాలర్పించిన వీరులపట్ల సంతాప గౌరవాలను తెలుపుతూ ప్రజలంతా హర్తాళ్ చేశారు-దుకాణాలన్నీ మూసివేయబడ్డాయి- 'గోవా మనదే' అనే నినాదాలతో ఊరేగింపు తీయబడెను.

ఇట్లే అనేక గ్రామములనుండి కూడా మాసస్వాతంత్ర్యోత్సవవార్తలతోపాటు గోవా ఉద్యమసానుభూతి వార్తలు కూడా చేరినవి. ఈసారి స్వాతంత్ర్యోత్సవాలు గోవా మృతవీరుల సానుభూతి హర్తాళ్‌లుగాకూడా పరిణమించుట చరిత్రప్రసిద్ధమైనలువగలదు.

ఆర్. పి టి ఎస్. కార్మిక సంఘం

ఆర్ పి టి ఎస్ కార్మిక సంఘం (ఐ ఎన్ టి యు సి) రామగుండంలో ఆగస్టు 18వ తేదీన సమావేశమై గోవా సత్యాగ్రహ మృతవీరులకు శ్రద్ధాంజలి అర్పించారు తరువాత కెండు తీర్మానాలు చేస్తూ నిధిసేకరణ ఉద్యమం ప్రారంభించాలని, పోర్చుగీసుపై కట్టిదర్యము కైగొని గోవాను విముక్తం చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరారు

బోధన్ చక్కెర ఫ్యాక్టరీలో హర్తాళ్

ఆగస్టు 15వ తేదీన పోర్చుగీసు కుపాకినుండ్లకు అనుబంధాలనిన వారికి జోహార్లు అర్పిస్తూ బోధన్ చక్కెర ఫ్యాక్టరీకి చెందిన 4 వేల మంది కార్మికులు ఒకగంటసేపు హర్తాళ్ చేశారు పట్టణంలో పూర్తి హర్తాళ్ జరిగింది

చక్కెర ఫ్యాక్టరీ మజ్దూర్ సభ నకరోజు సాయంత్రం సమావేశమై సమ్మతం 15వరు సభ్యులతో గోవా విమోచన కమిటీ ఏర్పాటు చేయబడింది 15వరు సత్యాగ్రహుల జట్టును గోవాకు పంపించడానికి నిర్ణయించబడింది కమిటీకి జి- గోపాలరావు కార్యదర్శిగా, ఇఫ్తికారుద్దీన్ అధ్యక్షుడుగా వుంటారు

రాష్ట్ర పత్రికా సంపాదకుల సంఘ సంతాపం

అఖిల హైదరాబాద్ పత్రికా సంపాదకుల సంఘ కార్యవర్గ అత్యవసర సమావేశం ఆగస్టు 19వ తేదీ ఉదయం జరిగినప్పుడు గోవాలోని పోర్చుగీసు కిరాతకుల అమానుష కర్యలపట్ల చాల ఆందోళన వెలిబుచ్చబడింది మృతవీరులైన సత్యాగ్రహులకు జోహార్లు అర్పిస్తూ గోవా విమోచనానికి భారత ప్రభుత్వం వెంటనే కట్టిదర్యము గైకొనాలని కమిటీ కోరింది

ఈ జాతీయ పోరాటంలో నిధిసేకరణలో స్థానిక గోవా విమోచన సంఘ విజ్ఞప్తిని పాటించాలని కార్యవర్గం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

గోవా విమోచన సంఘ విజ్ఞప్తి సమసరించి మృతవీరులకు జోహార్లు అర్పిస్తూ సల్లజేరూళ్ళతో సంపాదకీయ స్థానాన్ని కాళీగా విడవాలని కార్యవర్గం పత్రికలను కోరింది.

గోవాలో మనదే విజయం కాక తప్పదు

విజయవాడలో రాష్ట్రపతి ఆశాభావం: సత్యాగ్రహులకు అభినందనలు

విజయవాడ, ఆగస్టు 19

"గోవాసమస్య పరిష్కారం కాకతప్పదు మనం యీనాడు అనుసరిస్తున్న అహింసా శాంతివిధానాలవల్లనే గోవాలో మనం విజయం సాధించగలం" అని రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఇక్కడ ఒక బ్రహ్మాండమైన సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

రాష్ట్రపతి నిన్న గుంటూరుమీదుగా ఇక్కడికి విచ్చేశారు

"ఆగస్టు 15న అందరూ సంతోషంగా స్వాతంత్ర్యోత్సవాల జరుపుకొంటున్నప్పుడు ఆ సంతోషాన్ని భంగపరుస్తూ కొన్ని విచార సంఘటనలు జరిగాయి, మనగడ్డమీదనున్న చిన్న ప్రాంతం గోవాలో పోర్చుగీసువారు ఇంకా తిష్ఠవేసుకొని కూర్చుండాడమనే అనుకుంటున్నారు గోవన్లు మాత్రం స్వాతంత్ర్యాన్ని సాధించి భారతదేశంలో కలుపవాలని నిశ్చయించుకున్నారు వారుకొన్నాళ్ళ క్రితమేపోరాటం ప్రారంభించారు కాని వారిని పోర్చుగీసువారు అణచివేయదలచినట్లు భారతదేశాన్ని ఉడుకెత్తించాయి వారికి సహాయపడవలసివచ్చింది వీరంతా నిరాయుధులైన శాంతివీరులు అయినా పోర్చుగీసువారు కాల్పులు కాల్చారు ఈ కాల్పులకు ఆహుతి అయినవారిలో విజయవాడ విద్యార్థి కూడా ఒకరు ఇది దిగంతరవలసిన సరుయంకాదు ఒక యువకుడు తనజీవితాన్ని స్వాతంత్ర్య పోరాటంలో అర్పించడం గర్వించదలసిన అంశం నేను మిత్రుల్ని, యీ అహింసాత్మక స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారందరిని అభినందిస్తున్నాను గోవన్ల పోరాటంపట్ల ఇండియాకు సానుభూతి తన్నుప్పటికీ ఇండియా స్వయంగా అపోరాటంలోచేర లేదు గోవా సమస్య పరిష్కారానికి బలప్రయోగం జరుపబోమని భారత ప్రధాని అనేకసార్లు వివరించియున్నారు" అనిరాష్ట్రపతి విజయవాడపౌరుల నుద్దేశించి మాట్లాడుతూ అన్నారు అయన మృతవీరుడు శ్రీ నూరి సీతారామయ్య జోహార్లర్పించారు.

గుంటూరులో రాష్ట్రపతి

నిన్ననే రాష్ట్రపతి గుంటూరుకు కూడా విచ్చేశారు అయన కర్నూలు నుండి నిశాబత్నం వెళ్ళుతున్నారు. ఇక్కడ మున్సిపాలిటీవారు అయనకు బహిరంగసభలో సన్మానపత్రం సమర్పించారు ఈసందర్భంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి డా॥ప్రసాద్ ఇలాఅన్నారు

"దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడడమే ప్రజల ప్రధాన ధర్మం దేశాన్ని బలహీనపరిచే పని ఏదీ పౌరులు చేయరాదు దేశాన్ని పరిపాలిస్తున్నవి మీప్రభుత్వమే, అక్కడ అధికారంలో ఉన్నవారు మీ ప్రతినిధులేనని మరువరాదు. మీరువారితో సహకరించి వారికి సహాయపడాలి. ఇందుకుగాను వారు చేసే పొరపాట్లను మీరు దూరవచ్చును. ఇది విమర్శకారమనాదు, సహకారమే కొరకు మాత్రమే తర్వాత ప్రభుత్వమే అన్నీ చేస్తుందని ఆశకోరాదు

ఆంధ్రరాష్ట్రం స్థిరపడినదనుకున్నప్పుడు తెలుగువారిని సంతసిస్తున్నాను. సాధారణంగా ప్రజలు తమ సౌకర్యాలకోసం తమ ప్రతినిధులను కోరుతారు. ఆశోకేమంచు తమకార్యతలకుకూడా సర్దుకుంటూపోవాలి గత 8 సంవత్సరాల్లో దేశం ఎంతో పురోగమించింది దేశవిభజనానంతర సమస్యలనుకూడా సమర్థంగా పరిష్కరించుకున్నాం ప్రజలు అన్ని విధాలా అన్ని సమయాల్లో ప్రభుత్వానికి సహకరిస్తూ పనిచేస్తున్నందుకు అభినందనలు"

గుంటూరుకు ప్రత్యేకరైలులో గత సాయంత్రం రాష్ట్రపతిగారితో చీఫ్ జస్టిస్ శ్రీ కె సుబ్బారావుగారాయన నాన్యోనిగారు మున్సిపాలిటీ సన్మాన సభలోపాల్గొని అయన విజయవాడ వెళ్ళారు

విజయవాడలో అధికారులు అనధికార ప్రముఖులు అయనకు ఘనస్వాగతమిచ్చారు.

(యు పి ఐ)

గోవా సత్యాగ్రహంలో ఎ. కె. గోపాలన్

పాల్గొన వంసిద్ధత, ఇతర శాసనసభ్యులు పాల్గొనాలని విజ్ఞప్తి

నాగపూర్, ఆగస్టు 19

లోకసభలోని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ ఎ-కె గోపాలన్ అమరావతిలో ఒక బహిరంగసభలోమాట్లాడుతూ గోవా విమోచన సత్యాగ్రహంలో తానుకూడ పాల్గొంటానని ప్రకటించారు

సత్యాగ్రహంలో పాల్గొనవలసిందిగా ఆయన పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు అందరికీ విజ్ఞప్తిచేశారు. పోర్చుగీసు అధీనంలోగల ప్రాంతాలకు విమోచనం కలిగించేవరకు ఈ సత్యాగ్రహం సాగాలని అయనన్నారు. శాంతియుతులైన నిరాయుధులైన సత్యాగ్రహులపై జరిగిన అమానుష కర్యల్ని ఖండిస్తూ పోలీసు చర్యగాని అట్టి యితర కర్యలుగాని భారత ప్రభుత్వం గైకొనాలని అయన అన్నారు

విమాన ప్రమాదం

పశ్చిమ జర్మనీలోని సంఘటనలో పైలట్ మరణం

ఓల్డెన్‌బర్గ (వ జర్మనీ), ఆగస్టు 19 దినపత్రికల్లోని బన్స్‌ఫీల్డ్ కెండు బ్రిటిష్ జెట్ విమానం గత రాత్రి దీన్నుకి ప్యారడూప్ పని చేయక ఒక పైలట్ చనిపోయాడు. రెండో పైలట్ ఓల్డెన్‌బర్గ్‌లోని మిలటరీ ఆసుపత్రిలో చేర్చారు.

కేంద్రసహాయతా నిధి ఏర్పాటు

ఉత్తర భారతములో వరదబాధితుల సహాయార్థం

హయిద్రాబాద్, ఆగస్టు 19

నిన్న హుమాయత్‌లో ఏర్పాటుయిన పురప్రముఖుల సమావేశంలో ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణారావు గారు ఉత్తర భారతములో వరదలవల్ల నష్టపోయిన ప్రజానీకం సహాయార్థం "ముఖ్యమంత్రి జాతీయ సహాయతా నిధి" పేరుతో ఒక సహాయతా నిధిని ప్రారంభించారు.

ముఖ్యమంత్రి అధ్యక్షతన జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ సెక్రటరీ కార్యదర్శి శ్రీ రామచంద్రన్ కార్యకర్తగా యీ నిధికోసం ఒక కమిటీ ఏర్పాటైంది. ఇందులో ఉభయ నగరాల మేయర్లు, సదస్యులాయనము, వి జి. దేశ్‌పాండే, జె వి నరసింగరావు, ముకుందలాల్ బులాని, రాజాన్నాలాల్ పిట్టి, ఎస్ ఎల్. కాలారాం, కమలా తయాబ్జీ, కె పి ఆర్ మీనన్ బార్ దేవనాయక్, బి జి నరసిమా రెడ్డి, లక్ష్మీచంద్, దల్లాని, నవాబ్ మెహదీ నవాజ్‌జంగ్, డా॥ శంకర్‌రావు జాదవ్, గోవిందదాస్ మెహతా, పి. దత్తాత్రి కార్యకర్త ఆర్థిక కార్యదర్శి, వాణిజ్య కార్యదర్శి, రెవెన్యూ కార్యదర్శి, సభ్యులుగా ఉన్నారు ఈ కమిటీ మరో 25రుగురిని కోఆప్టు చేసుకొనే అధికారం కలిగింది.

అస్సాం వరదబాధితనిధి, మిలటరీ గవర్నర్ సహాయతానిధి, రాయలసీమ కరువుసీమ నిధి, హయిద్రాబాదు వరదబాధిత నిధుల్లో మిగిలిపోయిన మొత్తాలు ఈ కేంద్ర సహాయతా నిధికి కలుపబడుతాయి

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ అస్సాం, బీహార్, యు. పి మరి బెంగాల్‌లలో వరదలవల్ల నష్టపోయినవారికి విరాళాలిచ్చి సాయపడవలసిందిగా విజ

నేటి రాత్రి నేటి రాత్రి

గొప్ప స్నేహితుని అసమర్థత మరియు ఉద్రేకపూరితుడై తండ్రి ధైర్యముచూపు గాథ

బిమల్ రాయ్ సమర్పించు

'అమానత్'

తా, భారత్ భూషణ్, చాంద్ ఉస్మాని, ప్రాణ్, అచల, ఆశామాథుర్, కన్నియలాల్.

ప్యాలెస్ కమల్

హయిద్రాబాదు హయిద్రాబాదు

నేడు 3 ఆటలు 3-30, 6-30, 9-30 గం॥

[Trupix] శ్రీ సినిశాస్త్రా రేషన్ రిలీజ్

4 వ సంయుక్త వారము.

సంగీత, నృత్యములతో నిండిన అద్భుత చిత్రము.

ఫిలిమ్‌స్థాన్ లిమిటెడ్ వారి

"ముసీంజీ"

తా॥ నళిని జయవంత్, దేవానంద్, నిరుపరాయ్, ప్రాణ్, అమిత, యస్. యం. పూరి.

దర్శకత్వము సుబోధ్ ముఖర్జీ.

అశోక్ హైద్రాబాదు.

Trupix. నేడు 3 ఆటలు 3-30, 6-30, 9-30 గం॥

నేటి రాత్రి నేటి రాత్రి

అరుణ ఫిలిమ్స్ వారి

సంగీత, నృత్యములతో నిండిన చిత్రము.

"అంత - ఇంత"

(తెలుగు)

తారాగణం శివాజిగణేశన్, లలిత, పద్మిని, రాగిణి, బాలయ్య మొదలగు వారు.

అజంతా టాకీస్

సికింద్రాబాదు.

చమియా రిలీజ్,

8 వ సంయుక్త వారము

కృష్ణా పిక్చర్స్ వారి

"విజయ గౌరి"

(తెలుగు)

తారలు యన్. టి. రామారావు, రేలంగి, గుమ్మడి, లలిత, పద్మిని, రాగిణి

రాజేశ్వర్ టాకీస్

సికింద్రాబాద్

ఆటల సమయములు 2-30, 6-0, 9-30 గం॥

ఆలిండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.



జిల్లాలలో

స్వాతంత్ర్య దినోత్సవాలు

హనుమకొండ, ఆగస్టు 19

మాకుఅందిన స్వాతంత్ర్య దినోత్సవాల వార్తలను కొన్నింటిని క్రింద పొందుపరుస్తున్నాము:-

ఆర్యకన్యా విద్యాలయము

నిజామాబాదు తాలూకా ఆనంగిరిలో ఆర్యకన్యా విద్యాలయ విద్యార్థినులు, స్త్రీశుశ్రూష పాఠశాల బాలురు వయోజన పాఠశాల విద్యార్థులు కలిసి స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నారు శ్రీ గాంధారి విఠల్ రెడ్డిగారు పతాకారోహణము గావించిరి. జల్లాపురము, పుల్కాపురం, లక్ష్మీపురగ్రామాలలోకూడ స్వతంత్ర దినోత్సవములు జరిగినవి.

పురుషోత్తమాయగూడెం

మునుగోడు తాలూకా పురుషోత్తమాయగూడెం గ్రామంలో ప్రభాత ఫేరీ, జండావందనం జరిగినవి శ్రీ మూకల రఘునాథరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగెను విద్యార్థులు రాత్రి 8 గంటలకు 'గాంధీజీ జీవిత్య' అను బుర్రకథ చెప్పిరి.

జిన్నవరం

మెదకజిల్లా నర్సాపురంతాలూకా జిన్నవరం గ్రామ బాల్నందన గ్రంథాలయములో గొప్పసమావేశము జరిగినది శ్రీ ఎ రామకృష్ణారెడ్డి గారు జండా వందనం గావించిరి ఇందులోసుమారు పెయ్యిమంది పాల్గొన్నారు.

వల్లాల

నల్లగొండతాలూకా వల్లాలగ్రామ కేంద్ర ప్రాథమిక పాఠశాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని కడు ఉత్సాహముతో స్వాతంత్ర్యోత్సవాన్ని జరుపుకొన్నారు-

రుద్రవరం

నంగారెడ్డి తాలూకా రుద్రవరము గ్రామంలో గ్రామదాదిపేదద్ద జరియు పాఠశాలలో జండావందనం జరిగింది. విద్యార్థులకు విద్యార్థినుల బాలురకు అటలపోటీలు జరిగినవి.

రాచర్ల పొప్పావురం

పిరిసిల్లతాలూకా రాచర్ల పొప్పావురం గ్రామంలో గ్రామస్థితాలు విద్యాసంఘ సభ్యులు, పాఠశాలవిద్యార్థులు మరియు గ్రామస్థులు కలిసి ఉత్సవాలు జరుపుకున్నారు పిల్లల ఆటల పోటీలు, సాంకవదర్శన జరిగినవి.

భువనగిరి

పట్టణమంతయు చక్కగా అలంకరించి ప్రభుత్వకార్యాలయాలు, ప్రజా సంస్థలు, పాఠశాలలు, విద్యార్థివసతి గృహాలు కడు ఉత్సాహంతో స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నవి. తాలూకా కాంగ్రెస్ అధ్యక్ష-కార్యదర్శులు ప్రతివాడలో జండావందనాలు జరిపించిరి. తాలూకా కాంగ్రెసు ఆదేశానుసారము ప్రతి గ్రామ కాంగ్రెసువారు ఉత్సవాలు జరుపుకున్నారు.

చింతపట్ల

ఇబ్రహింపట్నం తాలూకా చింతపట్ల గ్రామ బాలసరస్వతి గ్రంథాలయము, స్థానిక బాల-బాలికల పాఠశాలలు, గ్రామపౌరులు త్రివర్ణ పతాకాలుఎగురవేసి బహిరంగసభలోపాల్గొనిరి

గజవెల్లి

మెదకజిల్లా గజవెల్లి తాలూకా పశ్చిమ త్వ మాధ్యమిక పాఠశాలలో తహశీల్దారుగారి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది.

మీనాజిపేట

గజవెల్లి తాలూకా మీనాజిపేట గ్రామప్రజలు, విద్యార్థులు జండావందనము గావించి విద్యాకమిటీ సభ్యుల సహకారంతో స్వతంత్ర దినోత్సవం జరిపిరి.

చేటుపల

కామన్నపేటతాలూకా చేటుపుల గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆస్కారీ సబ్-ఇన్‌స్పెక్టరుగారి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవము జరిగింది సాయంశాలము ఆటల పోటీలు, బహుమానప్రదానం జరిగినవి.

దేవరకొండ

దేవరకొండలో ఆగస్టు 15 ఉత్సవము కడు విజయవంతంగా జరిగినది హైస్కూలు, కాంగ్రెసుకార్యాలయం తహశీల్దారుఆఫీసు, పోలీస్ స్టేషన్‌మున్నగు ప్రదేశాలలో జండావందనము జరిగింది. రాత్రిపూట ఇండ్లలో దీపాలంకరణ చేసిరి ఆటలపోటీలుమరియు బహిరంగసమావేశము జరిగినవి. హైస్కూలు విద్యార్థులచే నాటకప్రదర్శన గావించబడినది

చిమ్నపుడి

భద్రుంతాలూకా చిమ్నపుడిగ్రామములో పాఠశాల, దేవాలయములలో పతాకారోహణ జరిగింది సాయంశాలము శ్రీ టి వెంకటరామారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులివ్వబడినవి.

పచ్చాల నడికుడ

ఆత్మూరు తాలూకా పచ్చాల నడికుడ గ్రామములో గ్రామప్రజలు పాఠశాల విద్యార్థులు కడు ఉత్సాహముతో స్వాతంత్ర్యోత్సవాన్ని జరుపుకొన్నారు-

రుద్రవరం

నంగారెడ్డి తాలూకా రుద్రవరము గ్రామంలో గ్రామదాదిపేదద్ద జరియు పాఠశాలలో జండావందనం జరిగింది. విద్యార్థులకు విద్యార్థినుల కు బాలురకు ఆటలపోటీలు జరిగినవి.

ములకలపల్లి

పాలవంచ తాలూకా ములకలపల్లి గ్రామములో వివిధపోట్ల జండావందనము జరిగింది పోలీసింపు, విద్యార్థుల ఆటలపోటీలు, బహిరంగసభ జరిగినవి శ్రీ సి బాలరెడ్డిగారు సమావేశానికి అధ్యక్షతవహించిరి.

బెజ్జంకి

కరీంనగరం తా॥ బెజ్జంకిగ్రామంలో చేతక సహకారసంఘ సభ్యులు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యాన జండావందనం బహిరంగసభ జరిపిరి

ఖమ్మంమెట్టు

తిరుమలాయపాలెం బ్లాక్ డెవలప్‌మెంట్‌వారు శ్రీ ఆర్ రాఘవ రెడ్డిగారి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవాలు జరిపిరి ఆటల పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను శ్రీ రమణారెడ్డి నిర్వహించిరి.

ఆలియార్‌పేట గ్రామంలో గడ్డం వెంకయ్యగారు పతాకవందనం జరిపిరి

విద్యార్థి గ్రంథాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆధ్వర్యాన జండా వందనము మున్నగు కార్యక్రమాలు జరిగినవి కార్నికబస్తీలలో పెద్దఊరేగింపు తీయబడింది

వదిగిల

ఆత్మూరు తాలూకా వదిగిల గ్రామములో గ్రామసేవక సమాజ భవనంలో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది.

కల్యాణిపేట

ఎల్లారెడ్డి తాలూకా కల్యాణిపేట గ్రామ కాంగ్రెసుకమిటీ అతిశైభవముగా స్వాతంత్ర్యదినోత్సవంజరిపింది బహిరంగసభలో తాలూకాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లక్ష్మాగౌడుగారు ఉపన్యసించిరి

ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులయిన శ్రీ లక్ష్మాగౌడు ఆధ్వర్యాన స్వతంత్రదిన కార్యక్రమము జరిగింది

గొట్టివర్తి

సూర్యాపేట తాలూకా గొట్టివర్తి గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆంధ్రయ్యగారి నాయకత్వాన స్వాతంత్ర్య దిన కార్యక్రమము నిర్వహణ జరిగింది

మహబూబ్ నగర్

తెలతెలవారే సమయములో నగరములోని వివిధ పాఠశాలల బాల బాలికలు కాయలుతీరి "మహాత్మా గాంధీకీజై, జవహర్లాల్ కీజై" అను నినాదాలతో తమతమ పాఠశాలలకేగి పతాకవందనం కావించారు ప్రభుత్వ కార్యాలయాలపై కూడా ఆయాఅధికారులు పతాకాలను ఎగురవేశారు ఆర్ టి సి డిపోవారి అలంకరణ ప్రజల నాకర్షించింది- ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ జి యస్ శ్రీనివాసన్ పతాకాన్ని ఎగురవేశారు. ఆయన స్వాతంత్ర్య దినావశ్యకతను గూర్చి తెలుగులో వివరించారు ఆర్. జి. డి. కృషిని కూడా ఆయన ఉగ్గడించారు

ఇందూరు

గాంధీగంజాయిండి ఖిల్లా మైదానంలో బ్రహ్మాండమైన ప్రభాతఫేరీ తీయబడినది. జాతీయపతాక వందనము శ్రీ ఎన్. రుక్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులచే జరుపబడినది వారు యీ సందర్భంలో ప్రసంగిస్తూ దేశంలోని అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిరి దీని తదుపరి బాపూజీ బాలనాలయము, పురపాలకసంఘము లైన్‌కల్లి వార్డు కాంగ్రెస్ కార్యాలయాల్లోకూడ శ్రీ రుక్మారెడ్డిగారిచే జండావందనము చేయబడినది ఇక్కడ వారు హిందూ ముస్లింసమైక్యతనుద్బోధించిరి. పంక్తి భోజనమేర్పాటయినది.

సోషల్‌సర్వీస్ ఆఫీసర్ శ్రీ చలపతి రావుగారు, శ్రీ రామదాసు దాసరెడ్డి (జిల్లా కాంగ్రెసుకార్యదర్శి)గారు యీ పంక్తిభోజనమేర్పాటు చేసిరి భోజనానంతరము జిల్లాకలెక్టర్ శ్రీ సయ్యద్ అలీ హుసేనసాబ్‌కరణ గుడ్డలు పంచిపెట్టిరి.

మొగుళ్ళపల్లి

స్థానిక క్లబ్బుఆవరణలో శ్రీ రాజు చంద్రారెడ్డి (రెవెన్యూ ఇన్‌స్పెక్టరు) గారిచే జండావందనము జరుపబడింది శ్రీ వి మహేందర్ రెడ్డి-బి ఎ గారు క్లబ్బు ప్రారంభోత్సవం జరిపిరి వి నర్సోత్తమరెడ్డి ఎ పరాంకుశరావుగార్లు పసంగించిరి

మంచిర్యాల

మంచిర్యాల పట్టణములో స్వాతంత్ర్య దినోత్సవం అతిశైభవంగా జరుపబడినది ప్రాతఃకాలమందు ప్రభాతఫేరీ పోలీసుస్టేషనులో, నాయబ్ తహశీల్దార్ ఆఫీసులో జంగ్లాత్ ఆఫీసులో, స్కూలులో, గాంధీ చౌక్‌లో, గాంధీపార్కులో మరియు పట్టణ మున్సిపల్ ఆఫీసులో జండా వందనము జరిగినవి. మిఠాయిపంచబడెను ఉదేరియా కాఖానాలోనే రేగింపుతీసిరి పట్టణ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యమున ఆటలపోటీలునిర్వహింపబడినవి రాత్రి సూచలులో వినోద ప్రదర్శనలు జరిగెను

కామారెడ్డి

స్వాతంత్ర్య దినోత్సవసందర్భమున ఉదయం హైస్కూలువద్దనుండి స్థానిక విద్యార్థులు, ప్రజలు ప్రభాతఫేరీ జరుపుచువచ్చి గాంధీజీ విగ్రహంవద్ద వందనమొనర్చిరి

శ్రీ జి జానాయణరెడ్డిగారు (తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు) శ్రీ వి రామారావు (ఎం-ఎల్-ఎ) గారలు ఆగస్టు 15 ను పురస్కరించి, గోవా విమోచనోద్యమమును గూర్చి ప్రసంగించిరి తత్పశ్చాత్ 24 గంటల సూత్రయజ్ఞము జరుపబడెను గాంధీజీగ్రహంవద్ద హరిజన హాస్టల్ మొదలగుచోట్ల కూడా జండావందనములు జరిగినవి అధికారులు, పురప్రముఖులు పాల్గొనిరి

తాలూకా కాంగ్రెసు కార్యాలయములో జండా వందనమొనర్చబడెను

సాయంత్రం స్కూలువద్ద బహిరంగసభ, ఆటల పోటీలు జరిగినవి.

జనగామ రైలు బాధితులకు సహాయం

సికింద్రాబాద్, ఆగస్టు 19

పరిశ్రమ మానవసేవా సంఘం మండి జనగామ రైలుప్రమాదంలో మరణించిన లేక వికలాంగులైన వారిపిల్లలకు చదువు కొనుటకు సహాయం చేయుటకుగాను 31వ తేదీలోగా దరఖాస్తులు పంపవలెనని ఆ సంఘ కార్యదర్శి ప్రకటిస్తున్నారు అని 2795/1 మార్కెట్ వీధి సికింద్రాబాదు చిరునామాకు అందవలెను. విద్యార్థులు తమ దరఖాస్తులో తమ తండ్రి జనగామ రైలుప్రమాదంలో మరణించినట్లు లేక శాశ్వతముగా వికలాంగులైనట్లు రైల్వే అధికారి ఆఫీసునుండి సర్టిఫికెట్ కూడా పంపవలెను, దరఖాస్తు పంపు విద్యార్థులు రైల్వేఉద్యోగుల పిల్లలైయుండవలెను తండ్రిపేరు, ఉద్యోగము, జీతముల వివరము విద్యార్థి చదువుచున్న తరగతి ఇతర జీవకార్ చేతనములు మున్నగు వివరాలుకూడ దరఖాస్తులో తెలుపవలెను

శిశుసంక్షేమ నిధినుంచి 160 లక్షల మందికి సాయం

న్యూయార్క్, ఆగస్టు 19

ఈ సంవత్సరం మొదటి ఆరు నెలలలో బాలలుగర్భిణీ స్త్రీలు మొదలైన వారు సుమారు 160 లక్షలమంది అంతర్జాతీయ శిశు సంరక్షణనిధి తాలూకు ప్రధానఆరోగ్య కార్యక్రమాలద్వారా సూటి సహాయం పొందారని మిశ్రి రాజ్యసమితి కార్యాలయం ప్రకటించింది ఈ ప్రధాన కార్యక్రమాలుఇవి: క్షయవ్యాధి నిరోధకదర్యాప్తు, మలేరియా నివారక చర్యలు స్కూలు పిల్లలకు విద్యార్థిని భోజనాలు అత్యవసర ఆహార పదార్థాల సప్లయి యాస్ట్రలోమా వ్యాధుల కంట్రోలు,

రేడియో

హైద్రాబాదు

ఆదివారం, ఆగస్టు 21

411.0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6.50 *సుప్రభాత్ (రి) 6-55 కార్యక్రమవివరణ, 7.00 వా, 7-15 సంగీతపాఠము, 7.30 గీతావళి: ఎం లక్ష్మీసరసింహారావు, 7-45 సరళ సంగీత్ (ఎ రి), 8.00 అం వా, 8.15 హిం వా 8.30 *ధ్రోంమా మలకర్ణి: ఖయాల్, 8-55 ప్రకటి నివేదిక ప్రసంగము (హిందీ); 9.00 ఆరోగ్యచర్చా-పిల్లల కార్యక్రమము, 9.45 బాల వినోదం ప్రముఖ (దశకుమారచరిత్ర), సీరియల్ నాటిక, జాతకకథ, ఇంద్రజాలము, తపాలబంధి, బాలగోష్ఠి, 10.30 ప్రసారనమాప్తి-

మ॥ 12.30 *ఆకాశవాణి (ఎ రి), 12.50 మ వా, 1.0 విష్ణుదిగంబర్ పలూస్కర్ మూవక కార్యక్రమము, 1.30 గీతమంజరి (రి), 1.50 తె వా, 2.00 *ప్రసారనమాప్తి-

సా॥ 5-30 *ధ్రోంమా మలకర్ణి: ఖయాల్, 6.00 మరాటీ కార్యక్రమం, 6-30 భావనుధా (రి), 6.40 స్థానికవార్తలు, 6.45 గ్రామసీమ జానపదగీతాలు: ఎం. లక్ష్మీసరసింహారావు, 7-00 తె వా, 7.15 గ్రామసీమ జాతీయజనస్తరణప్రణాళికా ప్రాంతాలు, కమ్యూనిటీ ప్రాజెక్టులు ప్రసంగము, వివిధవీధి, సంగీత పాఠము, జాతీయగీతము, 7.45 క వా; 8.00 సోవియట్‌వర్తమాన సంఘము: వివిధ బ్రతుకు శాఖల పాఠ్య ప్రసారం (హిందీ), జి జి- విందూ, దే శీ య వ్యవహారశాఖాసంత్రి-హ యి ద్రాబాద్, 8.15 టి ఎస్. దండ్రశేఖరన్ వేణువు, 9-00 అం.వా, 9-15 ఉ వా, 9-30 'రసమయి' నాటకములో వీధియొక్క స్థానము ప్రసంగం దివాకర్ల వేంకటావధాని, 9.45 జి ఎస్ చంద్రశేఖరన్: వేణువు, 10.30 * ప్రసారనమాప్తి-

రాష్ట్రపతితో స్వామీ సీతారాం భేటి

గుంటూరు, ఆగస్టు 19

ఆంధ్రలోని ప్రముఖ నిర్మాణకార్యకర్త, సర్వోదయ ప్రచారకుడుఅయిన స్వామీ సీతారాం గతరోజు సాయంత్రము యిక్కడ ప్రత్యేక రైలులో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌ను కలసికొంతసేపు ఆయనతో మాట్లాడారు

స్వర్గీయ దేశభక్త కొండా వెంకటప్పయ్యశిలావిగ్రహాన్ని ఆవిష్కరించవలసిందిగా రాష్ట్రపతిని స్వామీ సీతారాం కోరారు రాష్ట్రపతి నవంబరులో జరిగిన దేశములో పర్యటించినప్పుడు రాష్ట్రపతి స్వామీ సీతారాంను గాఢాలింగనం చేసుకొని ఆరోగ్య విషయమై కుశలప్రశ్నలు చేశారు.

క్రొత్తమద్రాసు స్పీకర్ ఎన్నిక

మద్రాసు, ఆగస్టు 19

మద్రాసు అసెంబ్లీ స్పీకరు శ్రీ కె. శివషణ్ముగంపిళ్ళై యథాయథ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యులుగా మారక పదవిని స్వీకరించదలచియున్నందున ఆయన స్థానానికి జరిగిన ఎన్నికలో డాక్టర్ కాంగ్రెస్ కాదనవారా పార్టీ 81వ శేడిన సమావేశం కాగలదని ముఖ్యమంత్రి కామరాజ నాడార్ నేడు అన్నారు. (యు పి. ఐ)

కె. యమ్. వైద్యశాల

సికింద్రాబాద్, ఆగస్టు 19

సికింద్రాబాద్ కె యమ్ వైద్యశాలలోని రోగులెల్లరు స్వాతంత్ర్య దినోత్సవము సమితోత్సాహముతో జరిపిరి అందు శ్రీ టి బట్టాభిరామయ్యగారు (వైద్యశాలా ప్రముఖులు) కడు అనుమతితో శ్రీ అంతోని (చికిత్సకుడు)తో మహాత్మాగాంధీ చిత్రపటము నావిష్కరింపజేసి అందు ఎస్ కిష్ణ నాథశర్మ (శిరోమణి గవర్నమెంటు హైస్కూలు సంగారెడ్డి) పద్యముల చదివిరి శ్రీ అబ్బాబుసేన్ (వైద్యులు) స్వాగతోపన్యాసము గావించిరి



పూరన్ చంద్ రన్‌చోడ్‌దాస్ & సన్స్

హైద్రాబాద్. & సికింద్రాబాద్,

మీవివాహిత జీవితము సుఖముగా

నున్నదా?

లేకున్న.....

మీరు స్వయముగా ప్రఖ్యాత డాక్టర్ చోహాన్ సలహాలను పొంది సమస్త రోగములనుండి విముక్తి పొందండి. వీరు అన్నిరకముల బలహీనతకు (నపుంసకత్వము, యింద్రియ నష్టము, నిద్రాస్ఖలనము, అతిమూత్రము, మరియు సమస్త క్లిష్ట స్త్రీవ్యాధులు మొదలగు) వాటిని గ్యారంటీగా చికిత్సచేయుదురు.

రహస్య వ్యాధులకు రహస్య చికిత్స

సమయములు ఉ॥ 8 గం॥ 1 వరకు, సా॥ 4 గం॥ 9 గం॥ వరకు

కుల్‌దీప్ మెడికల్ హాల్

నాంపల్లిచమన్ సయీద్యఖ్యాంగా ఎదుట హైద్రాబాద్.

4 వ సంయుక్త వారము

ఇంపైనసంగీతము, రమణీయమైనదృశ్యములతో నిండినగాథ

విరల్ ప్రొడక్షన్స్ వారి

'కన్యాదానం'

(తెలుగు)

తా॥ శాంతరావు, సి యస్ ఆర్, రాజనాల, దొరస్వామి

సాగర్ చిత్ర మార్కండేయ

హైద్రాబాద్. సికింద్రాబాద్, వరంగల్.

(Trupix) హంస పిక్చర్స్ రిలీజ్

వాడివేడివ్యాపారాలు

గుబ్బాబుచ్చయ్య గారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
(కల్దారు రోడ్లు)
హుజూర్‌నగర్ 18-8-1955
120 శేర్ల పల్లా ఒక్కంటికి

పసుపు	190 0-0 220 0 0
తెలుపు	26 -0 27 8 0
కొడుకుపెయ్యం	39 0 0 41 0 0
నెంబర్లు	41-8 0 43-0-0
పొంబర్లు	48 0-0 51 0 0
సూరలు	25-0 0 29 8 0
గొట్టెపెయ్యం	33 0-0 34 0 0
కందులు పెద్దవి	35 0 0 37-11 0
కందులు చిన్నవి	32-8-0 33-0-0
మినుములు	35 0 0 37 0-0
అంకలు	25 12 0 2.-2-0
పెసలు	25-0 0 28 8 0
ఉలవలు	19 8-0 20 0-0
నెల్లం	27 0 0 31-0 0
నెల్లబొన్నలు	23-0 0 25 0 0
మిరపకాయలు	100-0 0 133 0-0
ఉల్లిగడ్డ కొత్త	16-0-0 17-8 0
చింతపండు	25 0-0 29-8 0
జీలకర్రలు	29-4-0
తెల్లతువ్వలు	60-0-0 75-0-0
ఇలాతివలుకలు చిన్నవి (నం.18)	40-8-0
బోధపళక్కరి (నం. 1 3)	68-8-0
ఆముదాలు	31 3 0
పెద్దకంటివస్త్రం	45 8 0 46 0 0
చిన్నకంటివస్త్రం	43 0 0
కేసరవస్త్రం	36 0 0 38-0-0
పెనరవస్త్రం	41-0 0-43 0 0
మిసురవస్త్రం	55-0-0 57-0-0
అంకపిండి	33 0-0 34 0 0
ఉప్పచలుకు	41 0-0
16 శేర్ల మణుగు	
భూదారులు	10-8 0 12-0 0
పోడు	6-8-0 7-0-0
12 శేర్ల మణుగు	
అల్లం	6 0 0
ఉల్లిగడ్డ	2 0-0 3 12 0
కల్కూనూనె	11 8 0
40 శేర్ల మణుగు	
పెయ్యి	100-0-0 115 0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు బ్రాయించినాము గిట్టినవరకు కొనవచ్చును, కొప్పించుకోవచ్చును

సెంట్రల్ రైల్వే టెండర్

1955 సం॥ ఆగస్టు 1వ తేదీ పత్రికలో వెలువడిన "12 ఎయిర్ కండిషన్డు కోచ్ కొరకు స్పేడ్‌అస్ బెస్టాస్ ఇన్సులేషన్ సప్లయి అండ్ అప్లికేషన్" కొలకు టెండర్ కోటేషన్ ప్రకారము టెండర్లు అందకపోయినందు వలన తేది 16-8 1955 నుండి 25-8-1955 వరకు పొడిగించబడిన దని ఇందుమూలముగా తెలియచేయడమైనది కనుక టెండర్లు 1955 సం॥ ఆగస్టు 25 వ తేది (గురువారము) సాయంత్రము 3 0 గం॥ వరకు చీఫ్ మెకానికల్ ఇంజనీర్ సెంట్రల్ రైల్వే, కాంటా వారిచే తీసుకొనబడి, అదేరోజున సా॥ 4 0 గంటలకు తెరవబడును

గ్రామ వార్తలు

రాష్ట్రపతి సందర్శన

షాద్‌నగరం, ఆగస్టు 16

షాద్‌నగర స్టేషన్ ద్వారా ఆగస్టు 14 తేదీ ఉదయం 10 30 గంటలకు రైలులో కర్నూలు వెళ్లుచున్న భారత రాష్ట్రపతి సందర్శనాభిలాషులై బహు సంఖ్యలో ప్రజలు సమీపించి జయజయ ధ్వనులు సేయగా కాబూరా రాజేంద్రప్రసాద్‌గారు, దూర మునోతున్న ప్రజలకు దగ్గరకు పిల్చుకొని దర్శనమిచ్చి చిరునవ్వులను ప్రదర్శించారు (స్వ వి)

శ్రీరవీంద్ర గ్రంథాలయం

కాయంపేట, ఆగస్టు 15

వర్కాలతాలూకా కాయంపేట గ్రామ శ్రీ కవీంద్ర గ్రంథాలయ ద్వితీయ వార్షిక ఎన్నికలు ఆగస్టు 12వ తేదీ సాయంత్రము 6 గంటలకు శ్రీ వలువ చామ వెంకటకృష్ణయ్యగారి అధ్యక్షతలో జరుగుచు ప్రకారం జరిగెను

శ్రీ మామిడి రమాకాంతము అధ్యక్షులు, శ్రీ కన్నస్వామి శ్రీ అడెపు రామన్న ఉపాధ్యక్షులు, శ్రీ జానని వెంకటకృష్ణయ్య కోశాధ్యక్షులు, శ్రీ సామల తిర్పలయ్య గౌరవకార్యదర్శి, శ్రీ మామిడి హనుమింగము, శ్రీపొరం డ్లబుచ్చయ్య, సహాయ కార్యదర్శులు, మరి 7 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడిరి

మహబూబ్‌నగరం ఉపాధ్యాయ సంఘం

మహబూబ్‌నగరం, ఆగస్టు 18

మహబూబ్‌నగరము జిల్లా ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు సెప్టెంబర్ 4వ తేదీ ఉదయము 11 గంటలకు కేంద్ర ప్రాథమిక పాఠశాల భవనములో జరుగును జిల్లా సంఘము జిల్లాలోని మొత్తము ఉపాధ్యాయులకు జరుగబోవు ఎన్నికలలో పాల్గొనబడును మరియు జిల్లాలోని శాఖ సంఘ కార్యదర్శులను వారివారి శాఖలకు సంబంధించిన లెక్కలను పంపుటకై కోరినట్లు తెలియుచున్నది.

ఇల్లెందు పురపాలక సంఘం

ఇల్లెందు, ఆగస్టు 13

ఇల్లెందు పురపాలకసంఘం శాలూకు చెర్వు, ఫిల్టర్ బెడ్ మరమ్మతుకు అవ్యయతకు చేయబడిన ఎస్టిమేటు డబ్బు రూ 15వేలు ప్రభుత్వము యీనాటి వరకు మంజూరీ చేయనందున చెర్వు ఫిల్టర్ బెడ్ పరిస్థితులు చాలా అందోళనగా ఉన్నవి

చెర్వువలన ఎటువంటి ప్రమాదాలు సంభవించినా బాధ్యత చెయ్యి గృహాలు, ఎంతో ఆస్తినష్టం జరుగుటయే కాక, ప్రాణనష్టం కూడా కలగవచ్చు అవకాశాలున్నవి. చెర్వుకట్టకు సమీపంలోనే పాతఇల్లెందు గ్రామ కలదు పురపాలక సంఘం డబ్బు ప్రభుత్వము మంజూరీ త్వరగా చేయనందున పురపాలక సంఘమును ప్రజలు విమర్శిస్తున్నారు (పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కస్తూరి లక్ష్మీనరసింహంగారిని వివరించగా మరమ్మతులు త్వరగా జరుగుటకు గ్రామ తీవ్రవర్యలు గైకొనబడ వున్నట్లు చెప్పుచున్నారు.

శీతాకాలంలో నైనా 15వేల మరమ్మతులు జరుగుట కేక్షణదర్శులు తీసుకోవాలని పురపాలక సంఘానికడప్పు చెంబుచెంబు మంజూరీలు యివ్వాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుచున్నారు (మా వి)

పి. సి. సి. చర్యకు వరంగల్ డి. సి. సి. ఆమోదం

కార్యవర్గ సమావేశంలో హనుమగ్రీవాచారిగారి వాకౌట్

వరంగల్, ఆగస్టు 19

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాన్ని త్రోసిపుచ్చి ఆజంజాహి మిల్లు వర్కర్ల యూనియన్ అధ్యక్ష పదవికి బి-ఎస్-జి-యు-సి అభ్యర్థితో పోటీ చేసిన శ్రీ చంద్రమౌళీశ్వరరావుగారి ప్రవర్తన నరసిస్తూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం 12వ తేదీన సమావేశమై తీర్మానించినట్లు తెలుస్తున్నది

డి సి-సి అధ్యక్షులు శ్రీ హనుమగ్రీవాచారిగారు అజెండాలో ఉన్న యీ అంశంమీద ఎట్టి చర్యకూ అనుమతించక వాకౌట్ జరిపారట.

శ్రీయుతులు చంద్రమౌళీశ్వరరావు, హనుమగ్రీవాచారి, డా॥ జి ఎస్. మూర్తి, ఇ మధుసూదనరావు, పి రంగనాయకులు, ఎస్ రామాచారి, ఎస్ జగన్నాథం, జి. చంద్రమౌళి, ఎం లింగయ్యగార్లపై పి పి సి, తీసుకున్న క్రమశిక్షణ చర్యను ఆమోదిస్తూ డి. సి. సి కార్యవర్గ సమావేశానికి హాజరైన 15 మందిలో 9 మంది తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు

బి ఎస్.టి యు సి కార్యదర్శి ప్రకటన

ఆజంజాహి మిల్లు వర్కర్ల యూనియన్ అధ్యక్షపోటీకి జరిగిన వ్యవహారాన్ని సూచి ఇంటక్ ప్రధాన కార్యదర్శి(రాష్ట్రశాఖ) శ్రీ జి సంజీవన్ రెడ్డి ఇలా ప్రకటించారు.

"శ్రీ సుదర్శన్ అనుభవజ్ఞుడైన ట్రేడ్‌యూనియన్ కార్యకర్త కావున అతనిని పోటీకి నిలబడు అనకూలిచ్చి తరువాత ఇంటక్ అభ్యర్థియే, ఆజంజాహి మిల్‌వర్కర్ల యూనియన్‌ను కొన్ని సంవత్సరాలుగా ఇంటక్ అభ్యర్థి నిలుపుతున్నది ఒక కాంగ్రెస్ వాదికూడా పోటీచేస్తున్నట్లు తెలిసి మేము వరంగల్ కాంగ్రెస్ వారిని కలిశాము కాని లాభం లేకపోయింది. కార్మిక సమస్యలపై కేంద్ర బి-ఎస్-టి యూనిసమస్యలర్‌ను అనుసరించి మేము పి-సి-సి-ని యీ విషయంలో అభ్యర్థించాము. మా కోరిక మీద పి సి-సి బోర్డ్ యం కలిపించుకుంది ప్రదేశ్ కాంగ్రెస్‌వల్లగాని, ఏ ప్రాంతపు వల్లగాని మేము ప్రభావితులం కాలేదని ప్రకటిస్తున్నాము ఈ విషయమై వచ్చిన ప్రకటనలు పత్రికా ప్రకటనలు వివారకరమైనవి"

కమ్యూనిస్టు పార్టీకి రాజీనామాలు

ఇల్లెందులో వలువురికి పార్టీపై అసంతృప్తి

హనుమకొండ, ఆగస్టు 19

ఇల్లెందు పట్టణంలోని పురప్రముఖులు శ్రీ యం వి గోవర్ధన్ పురపాలక సంఘ సభ్యులు శ్రీ రాంకిషన్, కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీ రాంకిషన్, భద్రయ్య, కందాయి వగైరాలు పి సి యఫ్. కమ్యూనిస్టు పార్టీలలో తమకున్న సభ్యత్వాలకు రాజీనామాలు అందజేశారు.

కమ్యూనిస్టుపార్టీ పి సి యఫ్-భావాలకు ఏ విధముగా కూడా ఎంత మాత్రం సేవచేయజాలకున్నదని సంఘ విద్రోహ కరమయిన సంస్థలలో కలిసి తొలగక ఆవశ్యకతను గుర్తించి తమ రాజీనామాలు యిచ్చినట్లు తెలుపుచున్నారు.

శ్రీయం వి గోవర్ధన్‌గారు మున్సిపాలిటీ సభ్యత్వానికి పి సి యఫ్. సభ్యత్వానికి రాజీనామా పెట్టినారు

కమ్యూనిస్టుల అక్రమచర్యలను ప్రజలకు తెలుపుతూ శ్రీ గోవర్ధన్‌గారు కరపత్రాన్ని అచ్చువేయించారు

యింకా కొందరు త్వరలో తమకున్న సభ్యత్వాలకు రాజీనామాలు ఇవ్వనున్నట్లు తెలుస్తుంది

శ్రీ వెడల యాదగిరిగారు కమ్యూనిస్టుల అన్యాయములో నడుపబడుచున్న కైతలంధ్రానికి రాజీనామా ఇచ్చారు వీరంతా కాంగ్రెసులో సభ్యత్వాన్ని పొందుటకు ప్రయత్నిస్తున్నారు అని శ్రీ పమ్మిలాలగారు వ్రాస్తున్నారు (మా వి)

రైల్వే పనివారలతో విద్యార్థుల వివాదం

హనుమకొండ, ఆగస్టు 18

హనుమకొండ ప్రభుత్వం, ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు, సెంట్రల్ రైల్వే (సికింద్రాబాద్ డివిజన్) మరియు హనుమకొండ రైల్వే పోలీసు ప్రతినిధులు త్వరలో సమావేశమై ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు, రైల్వే పనివారల మధ్య తరచు తలెత్తియున్నందుకు చర్చించి యిరువురు అవాంఛనీయ సంఘటనలు నిరోధించడానికి గట్టి చర్యలు కూపొందించబడునని తెలుస్తున్నది.

బి-ఎయస్ పరీక్షకు హాజరైన అభ్యర్థులు

1954-55వ సంవత్సరంలో జరిగిన ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ వగైరా పరీక్షలకు 2378 మంది అభ్యర్థులు హాజరయ్యారు మీరిలో ఆ ధ) ప్రాంతానికి చెందినవారు 104 మంది హైదరాబాద్‌కు చెందినవారు 13గురు రుద్రాక్షు రాష్ట్రానికి చెందినవారు 401 మంది వున్నారు

రాజ్యసభలో శ్రీ కృష్ణమాచార్య జోషీ అడిగిన ప్రశ్నకు దేశ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ బి ఎన్ దాతార్ లిఖితపూర్వకంగా యిచ్చిన సమాధానంలో పై సమాచారంవుంది

స్థానిక వార్తలు

గోపామహల్ అన్నదానం

జ్యేష్ఠ 11వ తేదీ ఆదివారం ఉదయం జింకలగూడలో యజ్ఞము ఈశ్వరప్రార్థన భజన జరుగును శ్రీ మీ సత్యనారాయణశాస్త్రిగారిచే శ్రీవైష్ణవ మతమునై పుపన్యాసము జరుగును

సాయంత్రం పుల్లి కూరుకి చారస్తాలో యజ్ఞము ప్రార్థన, భజనోపదేశము జరుగును ఇతర ఉపన్యాసము కూడ గలవు.

శ్రీ మగిపురం నరసిహాచార్యగారు కాలాజీ భవనంలో యీ సాయంకాలం గంటలకు భగవద్గీతను గూర్చి ఉపన్యసిస్తారు తిరుమల వేంకటేశ్వరుని తీర్థప్రసాదాలు భక్తులు స్వీకరింపవచ్చును

పద్మశాలి భవన నిర్మాణ కార్యకర్తలు శ్రీ కటకంశ్రీరంగం, శ్రీ చిందం కనకయ్యశాస్త్రి, అన్వాడ విఠల్‌గార్లు ప్రతియింటికెళ్ళి భవన నిర్మాణమునకు విరాళములు చందాలు ప్రోగుచేయుటలో శ్రద్ధ వహిస్తున్నారు

నిజామాబాదు అడిషనల్ కలెక్టరు

హనుమకొండ, ఆగస్టు 18

1317 వ హనుమకొండ భూమ్యాధాయ చట్టం ప్రకారం, హనుమకొండ ప్రభుత్వం నిజాంసాగరు స్పెషల్ ఆఫీసరు శ్రీ నాగేష్ శంకర్ దివోధర్‌ను, ఈ ప్రకటన అధికార జరీనాలో ప్రచురించిన తేదీనుండి జిల్లా అయిన శ్రీ కమలర్ అలీఖాన్ స్థానే నిజామాబాదు జిల్లా అడిషనల్ కలెక్టరుగా నియమించింది

వెండి బంగారు ధరలు

నక్షత్రాల రాఘవులుగారి
చంద్రయ్యగారి దుకాణం
సిద్ధంబరబజారు- హైదరాబాద్
టెలిఫోన్ నెం 4890

హైదరాబాద్, ఆగస్టు 19

బంగారము	(మూన) 1తులా	94 8 0
నవరత్న		60-8 0
వెండి-	100 తులాకు	161-0-0
చిల్లర	1 తులా	1-10-0

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్ ఆగస్టు 19

ప్రారంభం	33 94
ముగింపు	33 97



కోల్‌సైట్

కుటుంబ ఉపయోగములకు యుక్తమైన "ఎ" గ్రేడ్

పొగరానివంటచెఱకు.

బి. జి రు. 1-0-0 కు 9 సేర్లు
" 2-15-0 " 28 " (కి హండ్రడ్‌వెయిటు)
" 5 14 0 " 56 " (హండ్రడ్‌వెయిటు)

సెంట్రల్ లేబరేటరీస్ ఫర్
సైన్‌టిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్.
ఉప్పల్ రోడ్, హైద్రాబాద్.

నవసంయుక్తవారము

ఇంపైన, సంగీతము, సొంపైన నృత్యములతో నిండిన మహత్తర చిత్రము

శాసన చట్టముకంటె ప్రేమ చట్టమే సార్థకమయినది

విక్టరీ హుగో రచించి "లెమినరబుల్" నందు చిత్రించిన, కళ, సాహస నృత్యములు ఈ చిత్రమునం అద్భుతముగా చూపబడినవి.

మినర్వా మూవిటోన్ సమర్పణ



కు ం డ న్

తా, సొరాబ్‌మోడి, నిమ్మి, సునీల్‌దత్.
ఉల్హాస్, రూప్‌మాల, ఓంప్రకాష్.

నిర్మాత దర్శకుడు సొరాబ్‌మోడి. సంగీతము గులాంమహమ్మద్.

ఒకే పర్యాయము జమ్‌ఖుద్ మహల్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు, సా॥ 3-0, 6-15, 9-30 గంటలు.

Trupix. సికింద్రాబాద్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్.

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

సంగీత నృత్యములతో నిండిన అద్భుత గాథ.

శ్రీ తన మహిమనుచూపు మహత్తరచిత్రము.

శారద ప్రొడక్షన్స్ వారి

"ఊంచిహవేలి"

తా॥ సిరూపరాయ్, కరణదివాన్, లలితాపవార్, భగవాన్, యశోదరకట్టు.

నిర్మాతదర్శకులు, ధీరుబాయ్‌దేశాయ్ సంగీతము శివరామ్. నృత్యములు సి వి. రావు

రాయల్ కృష్ణా హైద్రాబాదు. మనోహర్ సికింద్రాబాదు.

గిరిష్ చిత్రా రిలీజ్.

Edited, Printed and Published by N Narotham Reddy, M.A, at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.